Crime Mirror
QR Code
https://epaper.crimemirror.com/

# క్రైమ్ మిర్రర్ ®
Voice of Anti Corruption

హైదరాబాద్
10-3-2025
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:14
సంచిక: 116

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

# మనమే చాంపియన్స్






- చాంపియన్స్ ట్రోఫీ విజేత భారత్
- మూడోసారి టైటిల్ గెలిచిన టీమిండియా
- ఫైనల్లో న్యూజిలాండ్‌పై 4 వికెట్లతో విజయం
- రోహిత్ శర్మ అర్ధ సెంచరీ
- రాణించిన నలుగురు స్పిన్నర్లు వరుణ్, జడేజా, కుల్దీప్, అక్షర్

భారత జట్టు మరోసారి తమ చాంపియన్ ఆటను ప్రదర్శించింది. తొలి మ్యాచ్ నుంచి అన్ని రంగాల్లో ఆధిక్యం ప్రదర్శిస్తూ వచ్చిన జట్టు అజేయంగా విజయప్రస్థానాన్ని ముగించింది. అటు బౌలింగ్‌లో, ఇటు బ్యాటింగ్‌లో సమష్టి ఆటతో ఒక్కో ప్రత్యర్థిని పడగొడుతూ వచ్చిన జట్టు తమ స్థాయికి తగ్గ విజయాన్ని అందుకుంది. ఏడాది వ్యవధిలో మరో అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) టైటిల్‌ను సొంతం చేసుకొని ప్రపంచ క్రికెట్‌పై తమ ఆధిపత్యాన్ని స్పష్టంగా చూపించింది. 2023 వన్డే వరల్డ్ కప్ ఫైనల్ ఓటమిని పూర్తిగా మరచిపోయేలా కాకపోయినా... ఈ ఫార్మాట్‌లో మరో ప్రతిష్టాత్మక టైటిల్‌ను గెలుచుకొని అభిమానులకు ఆనందాన్ని పంచింది. 2013లాగే ఒక్క ఓటమి కూడా లేకుండా టీమిండియా ట్రోఫీని గెలుచుకోవడం విశేషం. ఫైనల్లో టాస్ ఓడినా న్యూజిలాండ్‌ను సాధారణ స్కోరుకే పరిమితం చేయడంతోనే భారత్‌కు గెలుపు దారులు తెరుచుకున్నాయి. మన స్పిన్

(మిగతా 5వ పేజీలో)

# బీసీలు ఎదగకుండా అడ్డుకునే కుట్ర

- 42 శాతం రిజర్వేషన్లను ఆదిలోనే అడ్డుకునే ప్రయత్నాలు
- అఖిలభారత పద్మశాలి మహాసభలో సీఎం రేవంత్‌రెడ్డి
- అసెంబ్లీలో బిల్లు పాస్ చేసి కేంద్రానికి పంపితే మోదీ మెడపై కత్తి పెట్టినట్లే..
- బీసీ రిజర్వేషన్లు పెంచాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది
- మా సర్వే తప్పని ఏవిధంగా చెబుతున్నారో పక్కా ఆధారాలతో రావాలన్నాం..
- మా సవాల్ స్వీకరించకుండా బీజేపీ, బీఆర్ఎస్ తప్పించుకుంటున్నాయి

హైదరాబాద్: రాష్ట్రంలో బీసీలు ఎదగకుండా, వారికి 42 శాతం రిజర్వేషన్లు అందకుండా ఆదిలోనే అడ్డుకునే కుట్ర జరుగుతోందని సీఎం రేవంత్‌రెడ్డి ఆరోపించారు. బీసీలకు రిజర్వేషన్లు కల్పిస్తే అన్ని విధాలా అభివృద్ధి చెందుతారని.. దానితో బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల మనుగడ ప్రశ్నార్థకం అవుతుందని పేర్కొన్నారు. దీనివల్లే ఆయా పార్టీల నేతలు లేనిపోని అపోహలు సృష్టించి బీసీ రిజర్వేషన్లను అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని.. ఆ ప్రయత్నాలను బీసీలు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ఆదివారం హైదరాబాద్‌లోని ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో జరిగిన 17వ అఖిల భారత పద్మశాలి, 8వ తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం మహాసభలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో కలసి

(మిగతా 2వ పేజీలో)









2లో

# 3 ఎమ్మెల్సీ స్థానాలకు అభ్యర్థులను ప్రకటించిన టీడీపీ

- ఏపీలో ఐదు ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు.. మార్చి 20న పోలింగ్
- టీడీపీ ఎమ్మెల్సీ అభ్యర్థులుగా బీదా రవిచంద్ర, కావలి గ్రీష్మ, బీటీ నాయుడు

ఏపీలో ఐదు ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ స్థానాలకు మార్చి 20న ఎన్నికలు జరగనున్న సంగతి తెలిసిందే. పొత్తులో భాగంగా జనసేనకు 1, బీజేపీకి 1 ఎమ్మెల్సీ స్థానం కేటాయించిన టీడీపీ... మిగిలిన 3 ఎమ్మెల్సీ స్థానాలకు నేడు అభ్యర్థులను ప్రకటించింది. బీదా రవిచంద్ర, కావలి గ్రీష్మ, బీటీ నాయుడులను టీడీపీ ఎమ్మెల్సీ అభ్యర్థులుగా సీఎం చంద్రబాబు ఖరారు చేశారు. ఈ ముగ్గురిలో ఒకరు ఎస్సీ కాగా, ఇద్దరు బీసీ సామాజిక వర్గానికి చెందినవారు. శ్రీకాకుళంకు చెందిన కావలి గ్రీష్మ మాజీ స్పీకర్ ప్రతిభా భారతి కుమార్తె. ఇక, నెల్లూరు జిల్లాకు చెందిన బీదా రవిచంద్ర మొదటి నుంచి పార్టీకి నమ్మకంగా సేవలందిస్తున్నారు. బీటీ నాయుడు కర్నూలు జిల్లా బీసీ సామాజిక వర్గానికి చెందిన నేత. కాగా, జనసేన నుంచి నాగబాబు ఎమ్మెల్సీ అవకాశం దక్కించుకున్న సంగతి తెలిసిందే. ఆయన ఇటీవలే నామినేషన్ కూడా వేశారు.

## సమీకృత గురుకులాలకు 11,000 కోట్లు

- ఒకేదఫాలో 55 పాఠశాలల నిర్మాణానికి సర్కార్ గ్రీన్ సిగ్నల్
- పరిపాలన అనుమతులు జారీ చేస్తూ విద్యాశాఖ ఉత్తర్వులు
- రాష్ట్రంలోని 55 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఏర్పాటు
- ప్రభుత్వ నిర్ణయం చరిత్రాత్మకమన్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



2లో



## నేటి నుంచే పార్లమెంటు

- మణిపూర్‌లో రాష్ట్రపతి పాలనకు లోక్‌సభ ఆమోదం కోరనున్న అమిత్ షా
- మణిపూర్, వక్ఫ్ బిల్లుపై సర్కారును నిలదీయనున్న ప్రతిపక్షాలు
- నియోజకవర్గాల పునర్విభజన, త్రిభాషా సూత్రంపైనా ఆందోళన

న్యూఢిల్లీ, పార్లమెంటు రెండో విడత బడ్జెట్ సమావేశాలు వాడీవేడిగా జరగనున్నాయి. సోమవారం నుంచి ప్రారంభమయ్యే సమావేశాలు రణరంగాన్ని తలపించే అవకాశాలు ఉన్నాయి. అధికార బీజేపీ, ప్రతిపక్ష సభ్యుల మ?ధ్య తొలి రోజు నుంచే వాగ్యుద్ధాలు జరగనున్నాయి. హింసాకాండతో

2లో


విజయశాంతి


అద్దంకి దయాకర్


శంకర్‌నాయక్

## ఎన్నిక ఏకగ్రీవమే!

- ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీలుగా కాంగ్రెస్ నుంచి విజయశాంతి, అద్దంకి దయాకర్, శంకర్‌నాయక్
- సీపీఐ నుంచి నెల్లికంటి సత్యం.. బీఆర్ఎస్ నుంచి దాసోజు ఎమ్మెల్యేల సంఖ్యాబలాన్ని బట్టి అభ్యర్థుల ప్రకటన
- అనూహ్య పరిణామాలేవైనా జరిగితే పోలింగ్‌కు చాన్స్

## ఎస్‌ఎల్బీసీ టన్నెల్ నుంచి ఒక మృతదేహం వెలికితీత

- గత నెల 22న ఎస్‌ఎల్బీసీ టన్నెల్ వద్ద ప్రమాదం
- 8 మంది గల్లంతు
- 16 రోజులుగా కొనసాగుతున్న రెస్క్యూ ఆపరేషన్





# ఎస్ఎల్బీసీ టన్నెల్ నుంచి ఒక మృతదేహం వెలికితీత

నాగర్ కర్నూల్: ఎస్ఎల్బీసీ టన్నెల్ నుంచి ఒక మృతదేహాన్ని ఎట్టకేలకు వెలికితీశారు. మృతదేహాన్ని రెస్క్యూ టీమ్ వెలికి తీసుకొచ్చింది. అతన్ని టీబీఎం ఆపరేటర్ గురుప్రీత్ సింగ్ గా అనుమానిస్తున్నారు. వెలికితీసిన మృతదేహాన్ని నాగర్ కర్నూల్ ఆస్పత్రికి తరలించారు. ఎస్ఎల్బీసీ టన్నెల్లో 16వ రోజు రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతోంది. ఇంకా 8 మంది కార్మికుల జాడ తెలియలేదు. ఇక రోబోల వినియోగం తప్పదని అధికారులు అంటున్నారు. ఆ మేరకు చర్యలకు ఉపక్రమిస్తున్నారు. చివరి 50 మీటర్ల ప్రాంతంలో సహాయక చర్యలు క్లిష్టంగా మారాయి. టెన్నెల్ ఎండ్ పాయింట్లో కీలక స్పాట్స్‌ను గుర్తించారు. కీలకమైన స్పాట్స్‌లో ర్యాట్ హోల్ మైనర్ల తవ్వకాలు చేపట్టారు. రెస్క్యూలో జాతీయ, అంతర్జాతీయ నిపుణులు పాల్గొంటున్నారు. జీపీఆర్, కేడవర్ డాగ్స్ గుర్తించిన ప్రదేశాలలో చిక్కుకున్న వారి ఆచూకీ కోసం తవ్వకాలు ముమ్మరం చేశారు. టీబీఎంకు ఎడమ పక్కన కనిపించిన ఓ మృతదేహానికి సంబంధించిన చేయిని గుర్తించారు. మృతదేహం పూర్తిగా కాంక్రీట్‌లో కూరుకుపోయింది. డ్రిల్లింగ్ ద్వారానే బయటికి తీసేందుకు ప్రయత్నాలు చేశారు. ఎట్టకేలకు ఆ మృతదేహాన్ని బయటకు తీసుకొచ్చింది రెస్క్యూ టీమ్. కాగా, గత నెల 22వ తేదీన శైలం ఎడమ గట్టు కాల్వ (ఎస్ఎల్బీసీ) సొరంగం తవ్వకం పనుల్లో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. సొరంగం పైకప్పు ఒక్కసారిగా కుప్పకూలడంలో 8 మంది లోపలే చిక్కుకుపోయారు. అందులో ఇద్దరు ఇంజనీర్లు, మరో ఇద్దరు మెషీన్ ఆపరేటర్లు, నలుగురు కార్మికులు ఉన్నారు. వారిని కాపాడేందుకు అధికారులు హుటాహుటిన సహాయక చర్యలు చేపట్టారు. కానీ బాధితులు సొరంగంలో 14 కిలోమీటర్ల లోపల శిథిలాలు, బురదలో చిక్కుకుపోవడంతో బయటికి తీసుకురావడం కష్టంగా మారింది.

## 3 ఎమ్మెల్సీ స్థానాలకు అభ్యర్థులను ప్రకటించిన టీడీపీ

ఏపీలో ఐదు ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ స్థానాలకు మార్చి 20న ఎన్నికలు జరగనున్న సంగతి తెలిసిందే. పొత్తులో భాగంగా జనసేనకు 1, బీజేపీకి 1 ఎమ్మెల్సీ స్థానం కేటాయించిన టీడీపీ... మిగిలిన 3 ఎమ్మెల్సీ స్థానాలకు నేడు అభ్యర్థులను ప్రకటించింది. బీదా రవిచంద్ర, కావలి గ్రీష్మ, బీటీ నాయుడులను టీడీపీ ఎమ్మెల్సీ అభ్యర్థులుగా సీఎం చంద్రబాబు ఖరారు చేశారు. ఈ ముగ్గురిలో ఒకరు ఎస్సీ కాగా, ఇద్దరు బీసీ సామాజిక వర్గానికి చెందినవారు. శ్రీకాకుళంకు చెందిన కావలి గ్రీష్మ మాజీ స్పీకర్ ప్రతిభా భారతి కుమార్తె. ఇక, నెల్లూరు జిల్లాకు చెందిన బీదా రవిచంద్ర మొదటి నుంచి పార్టీకి నమ్మకంగా సేవలందిస్తున్నారు. బీటీ నాయుడు కర్నూలు జిల్లా బీసీ సామాజిక వర్గానికి చెందిన నేత. కాగా, జనసేన నుంచి నాగబాబు ఎమ్మెల్సీ అవకాశం దక్కించుకున్న సంగతి తెలిసిందే. ఆయన ఇటీవలే నామినేషన్ కూడా వేశారు.

## ఎన్నిక ఏకగ్రీవమే!

హైదరాబాద్: శాసనమండలికి ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యే అవకాశం కనిపిస్తోంది. అనూహ్య పరిణామాలు జరిగితే తప్ప ఎన్నిక జరిగే ఐదు స్థానాల్లో కాంగ్రెస్ మూడు, సీపీఐ, బీఆర్ఎస్ చెరో స్థానాన్ని దక్కించుకోనున్నాయి. అసెంబ్లీలో ఎమ్మెల్యేల సంఖ్యాబలం ఆధారంగా అధికార కాంగ్రెస్ పార్టీ మూడు స్థానాల్లో అద్దంకి దయాకర్, విజయశాంతి, శంకర్ నాయక్‌లను అభ్యర్థులుగా ప్రకటించడంతోపాటు మరో స్థానాన్ని మిత్రపక్షం సీపీఐకి కేటాయించింది. బీఆర్ఎస్ అభ్యర్థిగా దాసోజు శ్రవణ్ పేరు ఖరారైంది. సీపీఐ తరఫున నెల్లికంటి సత్యం బరిలో ఉన్నారు. ప్రస్తుతం శాసనమండలిలో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీలుగా ఉన్న సత్యవతి రాథోడ్, మహమూద్ అలీ, శేరి సుభాష్ రెడ్డి, ఎగ్గె మల్లేశం, మీర్జా రియాజుల్ హసన్‌ల పదవీకాలం ఈ నెల 29న ముగుస్తోంది. ఖాళీ అవుతున్న ఈ ఎమ్మెల్సీ స్థానాల్లో ఎన్నిక కోసం ఈ నెల 3న నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రారంభమైంది. సోమవారంతో ఈ గడువు ముగుస్తోంది. 11న నామినేషన్ల పరిశీలన, 13న ఉపసంహరణకు గడువు ఉంది. ఎన్నిక అనివార్యమయ్యే పక్షంలో ఈ నెల 20న పోలింగ్ జరుగుతుంది. కానీ ఖాళీ అవుతున్న ఐదు స్థానాలకు ఐదుగురు అభ్యర్థులు మాత్రమే బరిలోకి దిగుతుండటంతో ఎన్నిక ఏకగ్రీవమయ్యే సూచనలు కనిపిస్తున్నాయి.

# నేటి నుంచే పార్లమెంటు

(మొదటి పేజీ తరువాయి)

అతలాకుతలమైన మణిపూర్‌లో విధించిన రాష్ట్రపతి పాలనకూ కేంద్ర హోంమంత్రి అమిత్ షా సోమవారమే లోక్‌సభ ఆమోదముద్ర కోరనున్నారు. ఆ తర్వాత ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మణిపూర్‌కు సంబంధించి బడ్జెట్ ప్రతిపాదనలను ప్రవేశపెట్టబోతున్నారు. ఇక ప్రతిపక్షాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్న వక్ఫ్ బిల్లు కూడా ఈ సమావేశాల్లోనే పార్లమెంట్ ముందుకు రానుంది. మణిపూర్‌లో రెండేళ్లుగా జరుగుతున్న హింసను అదుపు చేయలేక.. గత నెలలో ముఖ్యమంత్రి బీరేన్ సింగ్‌తో రాజీనామా చేయించి, రాష్ట్రపతి పాలన విధించాల్సి రావడంపై ప్రతిపక్షాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. మణిపూర్‌లో హింసాకాండ ఆగకపోవడంపై సర్కారును నిలదీయనున్నాయి. మరోవైపు వక్ఫ్ బిల్లును పరిశీలించేందుకు వేసిన సంయుక్త పార్లమెంటు కమిటీ (జేపీసీ)లో తమ అభ్యంతరాలను తిరస్కరించి కేవలం ఎన్డీయే సభ్యుల ఆమోదంతో బిల్లుకు ఆమోదముద్ర వేసినందుకు ప్రతిపక్ష సభ్యులు గత సమావేశాల్లోనే గందరగోళం సృష్టించారు. ప్రతిపక్షాలు ఎంత గొడవ చేసినా సాధ్యమైనంత త్వరలో వక్ఫ్ బిల్లును చట్టం చేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు పార్లమెంట్ వ్యవహారాల మంత్రి కిరెణ్ రిజిజు ఇప్పటికే ప్రకటించారు. ఇండియా కూటమి పార్టీలన్నీ వక్ఫ్ బిల్లును వ్యతిరేకించేందుకు వ్యూహ రచన చేస్తాయని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ ప్రకటించారు. సోమవారం రాజ్యసభలో రైల్వే సవరణ బిల్లు, సహకార సంఘాల్లో పనిచేసే వ్యక్తులకు తగిన శిక్షణను అందించేందుకు త్రిభువన్ సహకారీ బిల్లును కూడా ప్రవేశపెట్టనున్నారు. మరోవైపు నియోజకవర్గాల పునర్విభజన, త్రిభాషా సూత్రం ద్వారా హిందీని దక్షిణాదిపై రుద్దడం, భారత్‌పై అమెరికా టారిఫ్‌లు విధించడంపై కూడా ప్రతిపక్షాలు ప్రభుత్వాన్ని నిలదీసేందుకు సిద్ధంగా ఉన్నాయి. జనాభా ప్రాతిపదికన పునర్విభజన చేపట్టరాదని డీఎంకే సహా పలు పార్టీలు డిమాండ్ చేయనున్నాయి.

# సమీకృత గురుకులాలకు రూ. 11,000 కోట్లు

హైదరాబాద్: యంగ్ ఇండియా సమీకృత గురుకుల పాఠశాలలు (వైఐఐఆర్ఎస్)...రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన ప్రాజెక్టు. అన్ని వర్గాల పిల్లలను ఒకే గొడుగు కిందకు తెచ్చి విద్యాబుద్ధులు నేర్పించాలనే లక్ష్యంతో దీనికి అంకురార్పణ చేసింది. ఇందులో భాగంగా తొలివిడత ఒకే దఫాలో 55 సమీకృత గురుకుల పాఠశాలల నిర్మాణానికి గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఒక్కో సమీకృత గురుకుల పాఠశాల నిర్మాణానికి రూ.200 కోట్లు కేటాయిస్తూ.. మొత్తం 55 పాఠశాలలు నిర్మించేందుకు రూ.11 వేల కోట్లు మంజూరు చేసింది. ఈ మేరకు పరిపాలన అనుమతులు జారీ చేస్తూ విద్యాశాఖ కార్యదర్శి యోగితారాణా ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఒకేవిడత ఇంత పెద్ద మొత్తంలో నిధులు మంజూరు చేయడం ఇదే ప్రథమం. కాగా గురుకులాల నిర్మాణానికి సంబంధించి తగిన చర్యలు తీసుకోవాలంటూ రాష్ట్ర విద్య, సంక్షేమ మౌలిక వసతుల అభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్‌ను ప్రభుత్వం ఆదేశించింది.

**కుల, మత వైషమ్యాలు తొలగిపోయేలా..**

కుల, మత వైషమ్యాలు తొలగిపోవాలని, అందరికీ సమాన విద్య అందించాలనే సంకల్పంతో ప్రభుత్వం ఈ ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టింది. రాష్ట్ర ప్రభుత్వం నిర్మిస్తున్న సమీకృత గురుకుల పాఠశాలల క్యాంపస్‌లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల కోసం నాలుగు గురుకుల పాఠశాలలుంటాయి. డిమాండ్‌కు అనుగుణంగా కొన్నిచోట్ల జనరల్ గురుకుల పాఠశాలలకు సైతం అవకాశం కల్పించాలని ప్రభుత్వం యోచిస్తోంది. ఒక్కో సమీకృత గురుకుల పాఠశాల క్యాంపస్ విస్తీర్ణం గరిష్టంగా 25 ఎకరాల్లో ఉంటుంది. ఈ పాఠశాలల్లో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన డిజిటల్ విద్యను అందించేలా ప్రభుత్వం కార్యాచరణ రూపొందించింది. ప్రతి పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన ప్రయోగశాలలు, గ్రంథాలయాలు, మినీ యాంఫీథియేటర్, క్రీడా ప్రాంగణం ఉండేలా డిజైన్ చేసినట్లు అధికారులు చెబుతున్నారు.



# బీసీలు ఎదగకుండా అడ్డుకునే కుట్ర



సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ ప్రసంగం ఆయన మాటల్లోనే.. "రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో సమాచారమంతా అధికారికంగా సేకరించినదే. ఇంటి యజమాని ధ్రువీకరణ కూడా తీసుకున్నాం. ఈ సర్వేలో బీసీల జనాభా 56.33 శాతం ఉన్నట్టు తేలింది. గతంలో కేసీఆర్ హయాంలో చేసిన సర్వేలో బీసీల జనాభా 51శాతమే లెక్కించారు. ఇప్పుడు 5.33 శాతం పెరిగింది. కేసీఆర్ సర్వేలో అగ్రకులాల జనాభా శాతం 21శాతం ఉన్నట్టు చెబితే.. మా సర్వేలో 15.28 శాతమేనని తేలింది. ప్రతి కోణంలో సర్వే చేసి గణాంకాలను క్రోడీకరించాం.

**అసెంబ్లీలో బిల్లు పెడతాం..:**

బీసీలకు ఇచ్చిన హామీలో భాగంగా 42శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. త్వరలో అసెంబ్లీలో బిల్లు ఆమోదించి కేంద్ర ప్రభుత్వానికి సమర్పిస్తాం. పార్లమెంటులో ఈ బిల్లుకు ఆమోదం తెలిపిన వెంటనే రిజర్వేషన్లు అమల్లోకి వస్తాయి. రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో బిల్లు ఆమోదించి కేంద్రానికి ఇవ్వడమంటే మోదీ మెడ మీద కత్తిపెట్టినట్టే. కచ్చితంగా మన డిమాండ్‌ను ఆమోదించాల్సిందే. బీసీల కోసం ప్రజాప్రభుత్వం ప్రయత్నిస్తుంటే కొందరు ఓర్వలేకపోతున్నారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్లు వస్తే వారు ఆర్థికంగా, సామాజికంగా ఎదుగుతారనే భయం ప్రతిపక్ష పార్టీలకు పట్టుకుంది. బీసీలు ఎదిగితే బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల మనుగడ ప్రశ్నార్థకమవుతుంది. అందుకే బీసీ రిజర్వేషన్లను ఆ రెండు పార్టీలు ఆదిలోనే అడ్డుకునే కుట్ర చేస్తున్నాయి. ఈ పరిస్థితులను బీసీలంతా గుర్తించాలి.

**నన్ను ఎప్పుడైనా కలవచ్చు..:**

తెలంగాణ ప్రజల ఆశీర్వాదంతోనే ముఖ్యమంత్రి అయ్యాను. ప్రజల సమస్యలు పరిష్కరించడమే నా కర్తవ్యం. అందుకోసం 24గంటలు పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నాను. గత ప్రభుత్వంలో సీఎంను కలవాలంటే పెద్ద సాహసంగా ఉండేది. ఇప్పుడా పరిస్థితి లేదు. ఎప్పుడైనా నన్ను కలవచ్చు. మీ సమస్యలు నా దృష్టికి తీసుకువచ్చి.. వాటిని పరిష్కరింపజేసుకునే బాధ్యత మీదే. తెలంగాణ సాధన కోసం పోరాడిన పద్మశాలి ముద్దు బిడ్డ కొండాలక్ష్మణ్ బాపూజీని పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదు.

**ప్రజాప్రభుత్వం ఏర్పాటు కాగానే..**

కేంద్రంతో మాట్లాడి 'ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ ఏర్పాటు చేశాం. దానికి కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు పెట్టుకున్నాం. ఆసిఫాబాద్ ప్రభుత్వ మెడికల్ కాలేజీకి కూడా కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు పెడతాం. టైగర్ నరేంద్రకు యూపీఏ ప్రభుత్వం కేంద్ర మంత్రి పదవి ఇస్తే... ధృతరాష్ట్రుడి కౌగిలి మాదిరిగా కేసీఆర్ ఆయనను ఖతం చేశారు. కులవృత్తిపై ఆధారపడిన పద్మశాలీలకు ఉపాధి అవకాశాలను మెరుగుపరుస్తున్నాం. గత ప్రభుత్వం ఇచ్చిన చీరలను మహిళలు కట్టుకోలేదు. అవి పొలాల దగ్గర కట్టడానికే పనికి వచ్చాయి. అందుకే అధికారంలోకి వచ్చాక బతుకమ్మ చీరల పంపిణీ ఆపివేశాం. మహిళా సంఘాల్లోని వారికి మంచి చీరలు ఇవ్వాలని నిర్ణయించాం. రూ.600 కోట్ల విలువైన 1.30 కోట్ల చీరల ఆర్డర్లను నేతన్నలకు ఇస్తున్నాం. తెలంగాణ పద్మశాలీలు ఇతర రాష్ట్రాల్లో కీలకంగా వ్యవహరిస్తున్నారు. రూ.కోటితో షోలాపూర్‌లో పద్మశాలీల ఆత్మగౌరవాన్ని నిలిపేలా మార్కండేయ భవనం నిర్మించేందుకు సహకరిస్తాం.." అని సీఎం రేవంత్ వెల్లడించారు.

**చేనేత కార్మికులకు రుణమాఫీ అమలు చేస్తున్నాం: మంత్రి తుమ్మల**

రాష్ట్రంలో చేనేత కార్మికులకు రుణమాఫీ పథకాన్ని అమలు చేస్తున్నామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఈ బడ్జెట్‌లోనే వారి రుణాలను మాఫీ చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. కాంగ్రెస్ పాలనలోనే ప్రజల కష్టాలకు పరిష్కారం దొరుకుతుందన్నారు. పద్మశాలీలను ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చేసేందుకు వినూత్న పథకాలను అమలు చేయాలని ప్రభుత్వం యోచిస్తోందని చెప్పారు.

**మగ్గంపై చీర నేసిన సీఎం**

సీఎం రేవంత్ తొలుత ఎగ్జిబిషన్ మైదానంలో ఏర్పాటు చేసిన కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివా ళులు అర్పించారు. అక్కడ సిద్ధం చేసిన చేనేత మగ్గంపై చీర నేశారు. ఈ కార్యక్రమంలో మధ్యప్రదేశ్ కేడర్ సీనియర్ ఐఏఎస్ అధికారి పరికిపండ్ల నరహరి, మినరల్ డెవలప్‌మెంట్ కార్పొ రేషన్ చైర్మన్ ఈరవత్రి అనిల్, వరం గల్ మేయర్ గుండు సుధా రాణి, అఖిలభారత పద్మశాలి సంఘం, తెలంగాణ పద్మశాలి సంఘం ప్రతినిధులు అంబటి శ్రీనివాస్, మురళీధర్, గడ్డం జగన్నా థం, కన్నెగట్ల స్వామి, టీపీసీసీ చేనేత విభాగం అధ్యక్షుడు గూడూరి శ్రీనివాస్, మచ్చ వరలక్ష్మి పాల్గొన్నారు.

# ప్రభుత్వం మారినా తీరు మార్చుకోని ఎస్సై నర్సింహారెడ్డి (రాయచోటి అర్బన్)?

**చేయటం గమనార్హం ఎందుకలా మాట్లాడారు...???**

**ఎవరి ప్రలోభాలకు గురి అయ్యి హైందవ సోదరుల యొక్క మనోభావాలను దెబ్బ తినే విధంగా వ్యవహరించారు పోలీసు వారు సమాధానం చెప్పాలి...???**

**ముస్లిం సోదరులు ఈ కార్యక్రమాలను ఉద్దేశించే రెండు రోజులు ముందుగానే 300 మంది పైచిలుకు ఇతర ప్రాంతాల నుంచి వ్యక్తులను తీసుకుని వచ్చి రాయచోటి తహనా దగ్గర అందుబాటులో ఉన్న మసీదులలో ఇంత మంది జనాలను ఎందుకు నక్కి ఉండేటట్టుగా మద్దతు తెలిపారు....???**

**ఈ కార్యక్రమంలో అలజడి సృష్టించాలనేటువంటి భావనతోనే, వాళ్ళు శాంతికాముకులుగా ,చెప్పబడే ముస్లింలు గోడల పైన కిటికీలలో నుంచి మిద్దెల పైన రాళ్లు రావడం కోసం ఏర్పాటు చేసుకోవడం గమనార్హం..?? అదే భాగంలో నుంచి ముస్లింల ప్రాంతం నుంచి ముస్లింలు ఉన్న జనాలలో నుంచి ఎస్పీ వైపుకు పాదరక్షకులను విసిరి వేయటం గమనార్హం ఎందుకలా జరిగింది...???**

**ఒక పోలీసు ఉన్నతాధికారిగా ఉండి అంతమంది జనాలలో దాదాపుగా .."150 నుండి 200".. మంది పోలీసు శాఖ వారు రక్షణ బలగాలు ఉండగా విశ్వహిందూ పరిషత్ ఆర్ఎస్ఎస్ వ్యక్తులు ఎస్ ఐ నరసింహారెడ్డి ని కొట్టారు అని అసత్య ప్రచారం చేసిన సందర్భంలో మిగతా పోలీసులు ఏం చేస్తూ ఉన్నారు..??లిఅలా జరిగి ఉంటే వాళ్ళు సాక్షాధారాలతో నిరూపించాలి. లేనిపక్షంలో హైందవ సోదరులు ఒప్పుకోరు కాక ఒప్పుకోరు.....???లిఅంటూ వాపోతున్నారు..**

**ఒరిజినల్ సిసి ఫుటేజ్ లను పూర్తిగా ప్రభుత్వం వారు రిలీజ్ చేయాలి..! ప్రజానీకానికి సత్యాలు తెలియాలి..??లిఅంటూ రాయచోటి వీరభద్ర స్వామి భక్తులు కోరుతున్నారు..!!**

**అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ మార్చ్ 9 జనసముద్రం న్యూస్**

అన్నమయ్య జిల్లా రాయచోటి మండలం ఆర్ఎస్ఎస్ వారు మాట్లాడుతూ.. ఎవరు అరాచకాలకు పాల్పడుతున్నారు ఎవరు అరాచకాలకు పాల్పడుతున్నారు ప్రపంచానికి తెలుసు అందరికీ తెలుసు మరి విశ్వహిందూ పరిషత్ ఆర్ఎస్ఎస్ వ్యక్తులు ఎప్పుడు కూడా వాళ్ళ యొక్క వ్యవహార సరళి దేశం కోసం ధర్మం కోసం తప్ప వ్యక్తిగతమైనటువంటి కోరికలు ఏమీ లేకుండా నిష్కామకల్మషంతో సేవ చేసే బాధ్యత గలిగిన వ్యక్తులపైన అసత్య ప్రచారాలు చేయటం తగదు తగదు తగదు....???

లా అండ్ ఆర్డర్ ను కాపాడవలసిన పోలీసు వారు ఏకపక్షంగా ఎవరి ప్రలోభాలకు గురై ఈ విధంగా లాండ్ ఆర్డర్ కు అగైనెస్ట్ గా ప్రవర్తించారు శ్వేత పత్రం ఇవ్వాలి....???

పోలీసు శాఖ వారు క్రౌడ్ కంట్రోల్ విషయంలో ఫెయిల్యూర్ అయ్యారు ఎందుకు ఒకపక్షం వారిని పట్టుకుని అనుచితమైనటువంటి వాక్యాలు చేస్తూ చితక బాధటం ఏంటి...

తక్షణమే పోలీసు శాఖ వారు ఆత్మ పరిశీలన చేసుకొని తప్పుడు కేసులు పెట్టి బదనయించిన వారికి క్షమాపణలు చెప్పి కేసులో రద్దుచేసి బయటికి పంపాలని.. అలా లేని పక్షంలో రాబోయే రోజుల్లో తీవ్రమైనటువంటి పరిణామాలకు గురిచేసి ప్రజలను రెచ్చగొట్టిన వారు అవుతారు.... అంటూ విశ్లేషకులు చెప్పుకొస్తున్నారు..

హైందవ . దైవీక కార్యక్రమాలు చేసేటప్పుడు ఏ వ్యక్తుల దగ్గర అనుమతులు తీసుకోవలసిన అవసరం లేదు ఇది భారత భూమి ధర్మ భూమి హైందవ భూమి ఈ భూమిలో ఏ ఒక్కడికి ఏ చట్టాలకు లోబడి అనుమతులు తీసుకొని దైవకార్యాల చేయవలసిన దుస్థితి ఈ భారత భూమిలో లేదు, అలాంటిది మీరు క్రమక్రమేనా ఆంక్షలు విధించటం తగదు తగదు తగదు...??

అదేవిధంగా రాబోయే రోజుల్లో అన్ని ప్రాంతాలలో చాలా ప్రాంతాలలో ముస్లిం సోదరులు హైందవ సోదరులు ముస్లిం సోదరీమణులు హైందవ సోదరీమణులు అక్క మామ బాబి వదిన అన్న బావ అని పిలుసుకొనే ఐకమత్యం కలిగిన ప్రాంతాలలో కూడా రాయచోటి ముస్లిం సోదరులు చేసేటువంటి దుశ్చర్య కారణంగా అన్ని ప్రాంతాలలో ఐకమత్యాన్ని విడగొట్టే విధంగా పరావర్తిస్తూ ఉన్నారు. , అంటూ చెప్పుకొచ్చారు గొప్ప సమాజం కోసం అందరూ సహకరించాలి శాంతియుతమైన భారతదేశాన్ని నిర్మించుకోవడానికి అందరు సహకారం కావాలి.. అలా కాకుండా వారి వారి దుశ్చర్యలను కొనసాగిస్తూ పోతే హైందవ సోదరులు చేస్తే ఎలా ఉంటుందో కూడా చవి చూడవలసి వస్తుంది.... అని హైందవ సోదర సోదరీమణులు అందరూ కూడా ముక్తకంఠంతో చెబుతూ ఉన్నారు.... సమస్త హైందవ సోదర సోదరీమణులు తరపున ధర్మ రక్షణ కోసం పాటుపడుతూ ఉన్న హైందవ సోదర సోదరీమణులు ఎక్కడ మనోభావాలు దెబ్బతినకుండా జాగ్రత్తపడవలసిన అవసరం సమాజానికి ఉంది.... ప్రభుత్వాలు కూడా కుంటి నడక నడుస్తున్నారు మెల్లకన్నుతో ప్రభుత్వాలు పరిపాలిస్తున్నారు అని ఓటు బ్యాంకింగ్ కోసం కుహనా మేధావులు చేసేటటువంటి పన్నాగాలు హైందవ సోదరులకు తెలియక ఏమీ లేదు... కుహనా మేధావులారా రాజకీయ నాయకులారా మీకు తగదు..?? ఓటు బ్యాంకింగ్ కోసం మాత్రమే మీరు ఏకపక్షంగా వ్యవహరిస్తూ ముస్లిం సోదరులకు మద్దతు ఇస్తున్న విషయం సమాజానికి తెలుసు..!! ప్రజలు చాలా మేధావులు మిమ్మలను పదవులు నుంచి గద్దె దించడానికి ప్రజలు సిద్ధంగా ఉండారు.... సమస్త హైందవ సోదరుల తరపున సోదరీమణుల తరపున

విశ్వహిందూ పరిషత్ ఆర్ఎస్ఎస్సి వ్యక్తుల పైన చేసినటువంటి దోషణలను బహిరంగంగా ఆ అనుచితమైన మాటలు వెనక్కి తీసుకోవాలి...??? లేనిపక్షంలో నిరూపించాలంటూ ఆర్ఎస్ఎస్ వారు కోరడం జరుగుతుందని చెప్పుకొచ్చారు

# నిజమైన ఘనమైన జీవిత చరిత్ర చావా సినిమా... దేవకి వాసుదేవ రావు





**క్రైమ్ మిర్రర్ ఖమ్మం జిల్లా ప్రతినిధి :** ఖమ్మం పట్టణంలో ఆదివారం వినోద థియేటర్ లో శ్రీశ్రీశ్రీ చత్రపతి శంభాజీ మహారాజ్ జీవిత చరిత్ర ఆధారంగా తీసిన చావ సినిమాను ఫ్రీ షో ను భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు దేవకి వాసుదేవరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... భారతదేశ ప్రజలందరూ ముఖ్యంగా యువత చావా సినిమాను కచ్చితంగా చూడాల్సిందిగా కోరారు . చావా సినిమా ద్వారా నాటి నిజమైన ఘనమైన చరిత్రను ప్రజల ముందుకు తీసుకు వచ్చినటువంటి చావా సినిమా బృందానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు . నాడు హిందువుల పైన దాడులను చూసి నాటి మొగల్ రాజులను ఎదిరించి నిలిచిన గెరిల్లా యోధుడు శ్రీశ్రీశ్రీ చత్రపతి శివాజీ మహారాజు అని కొనియాడారు . వారు చేసిన పోరాటాన్ని ఆదర్శంగా తీసుకొని చిన్ననాటి నుండే తండ్రి అడుగుజాడల్లో నడుస్తూ.. శివాజీ మరణ అనంతరం తండ్రికి తగ్గ తనయుడిగా శత్రువుల గుండెల్లో అగ్గి రగిలించిన శంభాజీ మహారాజ్ . వారి చరిత్ర నేటి యువత ప్రతి ఒక్కరూ చూసి... దేశం కోసం ధర్మం కోసం వారు ఎంతటి త్యాగానికైనా కూడా వెనకాడని వారి ధైర్య సాహసాలను చూడడమే కాదు... వారు ఆలోచించినట్టుగా దేశం కోసం ధర్మం కోసం మనం ఎందుకు ఆలోచించకూడదు అని ప్రశ్న ప్రతి ఒక్కరు వేసుకోవాలని అన్నారు . చత్రపతి శంభాజీ మహారాజ్ ని మొగలులు చిత్రహింసలకు గురి చేసినప్పటికీ కూడా వారికి ఏ మాత్రం తలగకుండా నిలిచిన గొప్ప యోధుడు శంభాజీ మహారాజ్... శత్రువులే ఆశ్చర్యపడే విధంగా పుడితే శంబాజీ మహారాజ్ లాంటి ఒక్క కొడుకు పుట్టాలి అనే విధంగా నిలిచారు . నేడు హిందూ సంస్కృతి , సాంప్రదాయాల పైన ఏ విధంగా దాడులు జరుగుతున్నాయో అందరూ చూస్తూనే ఉన్నారు . ఇప్పటికైనా ఓ భారతదేశ యువతరమా.. ఈ సినిమా చూసినాక నైనా ఒక్కొక్క హిందూ యువత ఒక్కొక్క శ్రీశ్రీశ్రీ చత్రపతి శివాజీ , శ్రీశ్రీశ్రీ చత్రపతి శంభాజీ మహారాజుల మాదిరిగా పోరాటం చేసి మన ధర్మ రక్షణకు పాల్పడాల్సిందిగా విజ్ఞప్తి చేశారు . ప్రతి ఒక్క తల్లిదండ్రులు తమ తమ పిల్లలకి చిల్లర సినిమాలు కంటే ఇలాంటి సినిమా ఒక్కటి చూపెట్టండి వారు భవిష్యత్తులో ధర్మరక్షణకు ఏ విధంగా పాల్పడతారో ఒక్కసారి ఆలోచన చేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు . ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు , హిందూ సంఘాల నాయకులు , విద్యార్థి సంఘాల నాయకులు , ప్రభుత్వ అధికారులు , పిల్లలు తదితరులు పాల్గొన్నారు .

# అక్రమ నిర్మాణం వెంటనే తొలగించాలి: మైలారం రాఘవేంద్ర



**చౌటుప్పల్ మార్చి 09, (క్రైమ్ మిర్రర్ న్యూస్ ప్రతినిధి):** చౌటుప్పల్ మండల కేంద్రంలోని తంగడపల్లి రోడ్డు లో గల నాలా పై అక్రమ నిర్మాణాన్ని వెంటనే తొలగించాలని మైలారం రాఘవేంద్ర ప్రకటనలో పేర్కొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... అక్రమ నిర్మాణంపై తాను ఫిబ్రవరి 14న చౌటుప్పల్ మున్సిపల్ కమిషనర్ కోమటిరెడ్డి నరసింహారెడ్డి, చౌటుప్పల్ టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ లకు ఫిర్యాదు చేశానని తెలిపారు. అక్రమ నిర్మాణం పై పూర్తి విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులు పేర్కొన్నానని తెలిపారు. మున్సిపల్ అధికారులు మాత్రం తాను ఇచ్చిన ఫిర్యాదును పట్టించుకోకుండా 20 రోజులు నిర్లక్ష్యం వహించారన్నారు. ఈనెల 8న తూతు మంత్రంగా మున్సిపల్ అధికారులు సీజ్ చేశారన్నారు. అక్రమ నిర్మాణాన్ని సీజ్ చేయడం కాకుండా ఆ నిర్మాణాన్ని పూర్తిగా తొలగించి అక్రమ నిర్మాణం చేసిన వారి పై కేసు నమోదు చేసి తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. లేనియెడల తాను జిల్లా కలెక్టర్ కి చౌటుప్పల్ మున్సిపల్ అధికారులపై పిర్యాదు చేస్తానని హెచ్చరించారు.



# మహిళలు మహారాణులు మహిళ శ్రీ శక్తి అవార్డ్

**క్రైమ్ మిర్రర్ ఖమ్మం జిల్లా ప్రతినిధి :** ఖమ్మం నగరంలో వైరా రోడ్ లో గల పసుమర్తి ఫంక్షన్ హాల్ లో ఖమ్మం పౌర సమితి , మహాత్మా గాంధీ ఫౌండేషన్ , పులిపాటి నగర్ వాసవి క్లబ్ , పులిపాటి ట్రస్ట్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్బంగా 18 మంది మహిళా మనులకు శ్రీశక్తి అవార్డు ప్రదానం కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సేవాగుల సంపన్నుడు , పౌర సమితి అధ్యక్షులు పులిపాటి ప్రసాద్ పాల్గొని గత పది సంవత్సరాల నుండి అనేక రంగాల్లో ఉద్యోగాలు చేస్తున్న మహిళలను గుర్తించి సేవా అవార్డులు అందిస్తు శాలువతో సత్కరించి మాట్లాడారు . ఖమ్మం జిల్లాలోని కనివిని ఎరుగని రీతిలో కార్యక్రమం జరిగిందని , ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా అంగరంగ వైభవంగా నిర్వహించామని , విభిన్న అన్ని రంగాల్లో సేవా భావంతో... పనిచేస్తున్న మహిళలు ను సత్కారించటం సంతోషం అని తెలియజేశారు . పౌరసమితి ఇలాంటి కార్యక్రమాలు చేయటానికి ముందు ఉంటుంది అని అన్నారు . ఈ కార్యక్రమం లో పౌరసమితి షేక్ ఖాసీమ్ , వరప్రసాద్ , బొగ్గవరపు సతీష్ , పసుమర్తి శ్రీనివాస్ , తెలంగాణ రాష్ట్రలి ఆర్యవైశ్య సంక్షేమ సంఘం అధ్యక్షులు శ్రీకాంత్ ,కొల్లూరు కృష్ణమూర్తి , పద్మజరెడ్డి , శ్రీ కళ రెడ్డి , గుమ్మడవెల్లి శ్రీనివాస్ , పలువురు ప్రముఖులు , మరియు పులిపాటి పారా , మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ , స్టాఫ్ అండ్ స్టూడెంట్స్ తదితరులు పాల్గొన్నారు .

# మహిళలు అన్ని రంగాల్లో ముందు ఉండాలి

## గాండ్ల మోహన్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వెల్లడి

పెద్దపల్లి క్రైమ్ మిర్రర్ బ్యూరోరామగిరి మండలం లైన్స్ క్లబ్ అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని రామగిరి లయన్స్ క్లబ్ అధ్యక్షుడు ములుమూరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గాండ్ల మోహన్ పాల్గొని ప్రకృతి వైద్య నిపుణురాలు డాక్టర్ శరణ్య మారుతి యాదవ్ ను ఘనంగా సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమానికి లయన్స్ క్లబ్ సభ్యులు మాజీ జెడ్పీటిసి ఘంటా వెంకట రామారావు రెడ్డి ఐ ఎన్ టి సి నాయకులు పరంకుశం శ్రీనివాస్ చారి మరియు ఐ ఎన్ టి సి ఆర్ జి 3 నాయకులు బెల్లం శ్రీనివాస్ లయన్స్ క్లబ్ సభ్యులు తీగల శ్రీధర్ కళాధర్ రెడ్డి ఓలాపు రాజకుమార్ మారుతి గార్లు డాక్టర్ శరణ్య మారుతిని శాలువతో ఘనంగా సత్కరించడం జరిగింది . ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గాండ్ల మోహన్ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో దూసుకెళ్తున్నారని దేశంలోనే కాకుండా అంతర్జాతీయంగా అన్ని రంగాల్లో వారి సత్తా చాటుతూ అగ్రస్థానంలో నిలుస్తున్నారని కొనియాడారు కొందరు మహిళలు రాజకీయంగా కూడా చట్టసభల్లో రాణిస్తున్నారని అంతర్జాతీయంగా ఉన్నతమైన స్థానాల్లో ఉన్నతమైన పదవులు నిర్వహిస్తూ ఘన కీర్తి సాధించారని మాజీ జెడ్పీటిసి గంట వెంకటరమణ రెడ్డి అన్నారు ప్రపంచవ్యాప్తంగా మహిళలు అన్ని విభాగాల్లో ముందున్నారని వారిని ఆయన ఘనంగా కొనియాడారు. సెంట్నరీ కాలనీ క్లబ్ అధ్యక్షుడు మునుమూరు శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సభ్యులందరూ పాల్గొనడం జరిగింది



# నాంపల్లి లో ఉచిత నేత్ర వైద్య శిబిరం విజయవంతం

## సర్జరీ సెలెక్ట్ అయిన వారికి రెండు రోజులకు ఒకసారి సర్జరీ చేయబడును





**క్రైమ్ మిర్రర్, నాంపల్లి:** నాంపల్లి మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగినటు వంటి శంకర నేత్ర వైద్యశాల వారి నేతృత్వంలో 1028 మందిని నేత్ర పరీక్షల నిమిత్తం నమోదు చేసుకొని వైద్య పరీక్షలు నిర్వహించగా 325 సర్జరీకి 261 కండ్ల అద్దాలకు సెలెక్ట్ అయ్యారు, సుమారు 65 మంది వివిధ అనారోగ్యం కారణంగా ఉండదాంతో సర్జరీకి సెలెక్ట్ కాలేదని వారికి వివిధ పరీక్షలు నిర్వహించిన అనంతరం సర్జరీ చేయబడును. ఆదివారం వైద్య పరీక్షలు నిర్వహించిన వారిలో 112 మందిని సర్జరీకి శంకర నేత్ర వైద్యశాల హైదరాబాద్ కు పంపడం జరిగింది. మిగతా వారికి కూడా ప్రతి రెండు రోజుల కొకసారి విడతల వారీగా పంపించి సర్జరీ చేయించబడును సుమారు 200 మంది ఏ లాంటి నేత్ర సమస్య లేని వారై ఉన్నట్లు వైద్యులు గుర్తించినట్లు కాంగ్రెస్ మండలం పార్టీ అధ్యక్షుడు కత్తి రవీందర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయుటకు సహకరించిన నాంపల్లి మాజీ సర్పంచ్ లకు ఎంపిటిసి లకు మండలం పరిధిలోని ముఖ్య నాయకులకు, కార్యకర్తలకు అభిమానులకు నేత్ర వైద్యం నిమిత్తం అనూహ్య వచ్చిన ప్రజలకు అందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

# జైలుకు పోయిన జల్సాలు మానలేదు...

## బ్యాటరీల దొంగతనాలతో అడ్డంగా దొరికిన మాజీ నేరస్తులు



పెద్దపల్లి క్రైమ్ మిర్రర్ బ్యూరో: దొంగ తనాలని వృత్తిగా ఎంచుకొని అనేకమార్లు జైలుకు పోయిన జల్సాల మోజు తీరక తిరిగి దొంగ తనలకు పాల్పడి అడ్డంగా దొరికిన బ్యాటరీల దొంగలు. సుల్తానాబాద్ మండల కేంద్రంలోని శాస్త్రి నగర్ లో ఈ నెల 3న లారీ లకు సంబంధించిన 22 బ్యాటరీలను దొంగతనం చేసిన దొంగలను సుల్తానాబాద్ పోలీసులు శాఖ చక్యంగా పట్టుకున్నట్లు ఎస్ ఒక ప్రకటన లో తెలిపారు. ఎస్సై శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ....మంచిర్యాల జిల్లా సి సి సి నస్పూర్ గాంధీనగర్ కు చెందిన మోటం శ్రీను( 29 )సంవత్సరాలు గ్రామంలో ఖాళీ బీరు సీసాలు ఏరుకొని విక్రయిస్తూ జీవించేవాడు. బీరు సీసాలు విక్రయించగా వచ్చిన డబ్బులు తన అవసరాలకు జల్సా లకు సరిపోకపోవడంతో దొంగతనాలు చేసి సులభంగా డబ్బు సంపాదించాలనే దురుద్దేశంతో 2019 సంవత్సరంలో వెల్గటూర్ మండలంలోని రాజారాం పల్లి గ్రామంలో ఓ మొబైల్ షాప్ లో షెటర్ తాళాలు పగలగొట్టి చోరీకి పాల్పడగా వెల్గటూర్ పోలీసులు శ్రీను ను అరెస్టు చేసి జైలుకు పంపగా తిరిగి బెయిల్ పై వచ్చి మళ్లీ బీరు సీసాలు వ్యాపారం చేస్తూ 2021 సంవత్సరంలో ఇందారం శివారులో జైపూర్ మండలంలో ఓ హార్డ్వేర్ షాపులో సుమారు ఐదు టన్నుల ఇనుము మరియు సీసీటీవీ మానిటర్ డివిఆర్ ను దొంగలించగా జైపూర్ పోలీసులు కేసు నమోదు చేసి జైలుకు తరలించారని తెలిపారు. తిరిగి జైలు నుండి వచ్చిన మోటం శీను తన సమీప బంధువు అయినా తూర్పాటి మహేష్( 29) సంవత్సరాలు గణేష్ నగర్, అరుణ్ అక్క నగర్ శ్రీరాంపూర్ మంచిర్యాల జిల్లా మేస్త్రి పని చేస్తూ జీవించేవాడని మోటం శ్రీనుతో కలిసి ఈనెల 03 నా శీను మారుతి జెన్ కారులో కరీంనగర్ కు వెళ్లి తమ పనులు ముగించుకొని తిరిగి రాత్రి 11:30 గంటల సమయంలో మంచిర్యాలకు వెళుతుండగా మార్గమధ్యలో శాస్త్రి నగర్ హనుమాన్ టెంపుల్ వద్ద లారీలు నిలిపి ఉండడం చూసి దాదాపు రాత్రి 11:30 గంటల సమయంలో 22 లారీల బ్యాటరీలను చోరీకి పాల్పడి తమ కారులో నస్పూర్ కు తరలించి భద్రపరచారని తిరిగి నేడు వాటిని విక్రయించేందుకు కరీంనగర్ తరలిస్తుండగా సుల్తానాబాద్ చెరువు కట్ట సమీపాన పోలీసులు వాహనాల తనిఖీ నిర్వహించగా అనుమానస్పదంగా కనిపించడంతో తనిఖీచేగా లారీలకు సంబంధించిన 22 బ్యాటరీలు కారులో కనిపించడంతో నిందితులను అదుపులోకి తీసుకొని విచారించగా చోరీకి పాల్పడినట్లు అంగీకరించారని ఎస్సై శ్రావణ్ కుమార్ తెలిపారు. లారీ యజమానులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని నిందితులను రిమాండ్ కు తరలించినట్లు ఎస్సై తెలిపారు.

# రామగిరి మండలం పన్నూర్ గ్రామ ఎంపిటిసి తాజా మాజీ చిందం మౌనిక అండ్ మహేష్ గార్ల కుమారుడు నామకరణ

పెద్దపల్లి క్రైమ్ మిర్రర్ బ్యూరోలిఈ రోజు రామగిరి మండలం పన్నుర్ గ్రామం తాజామజా ఎంపీటీసీ చిందం మౌనిక%డ%మహేష్ గార్ల కుమారుడు నామకరణ మహెూత్సవానికి హాజరైన ఆశీర్వదిచండం జరిగింది: మంథని డివిజన్ యూత్ కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ యూసుఫ్ లల్లు.





క్రైమ్ మిర్రర్ ®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు




## జాతీయ సదస్సు బ్రోచర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

క్రైమ్ మిర్రర్, మిర్యాలగూడ: కేవీఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈనెల 17, 18 తేదీల్లో జరగనున్న జాతీయ సదస్సు బ్రోచర్‌ను ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం కళాశాల ఎఫ్ఏసీ ప్రిన్సిపాల్ డా. సముద్రాల ఉపేందర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, మిర్యాలగూడ రెవెన్యూ డివిజన్ పరిధిలో ఉన్న ఏకైక ప్రభుత్వ డిగ్రీ కళాశాలగా కేవీఎమ్ కళాశాల రీసెర్చ్‌కు అధిక ప్రాధాన్యతనిచ్చి అభివృద్ధికి తోడ్పడాలని అధ్యాపకులను కోరారు. కళాశాలలో జరుగుతున్న అభివృద్ధి పనులపై చర్చించడంతో పాటు, రాష్ట్ర అభివృద్ధికి సంబంధించి జాతీయ సదస్సులో చర్చ జరగడం సంతోషకరమన్నారు. సదస్సు కన్వీనర్ డాక్టర్ గుమ్మడి నరేష్‌ను అభినందించిన ఎమ్మెల్యే, కళాశాలలో మొదటిసారిగా జరగనున్న ఈ జాతీయ సదస్సును విజయవంతం చేయాలని సూచించారు. కార్యక్రమంలో కళాశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ భీమార్జున రెడ్డి, వెంకటరమణ, శేఖర్ రెడ్డి, బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## మిర్యాలగూడ రూరల్ సీఐగా పసుపులేటి నాగదుర్గాప్రసాద్ బాధ్యతలు స్వీకారం




క్రైమ్ మిర్రర్, మిర్యాలగూడ: మిర్యాలగూడ రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ (సీఐ)గా పసుపులేటి నాగదుర్గాప్రసాద్ ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు ఈ పదవిలో ఉన్న కె. వీరబాబు బదిలీపై వెళ్లగా, హైదరాబాద్ మొగల్‌పురా స్టేషన్ ఎస్‌హెచ్‌ఓగా పనిచేస్తున్న నాగదుర్గాప్రసాద్ ఆయన స్థానంలో నియమితులయ్యారు. నూతన సీఐగా బాధ్యతలు చేపట్టిన ప్రసాద్‌కు ఎస్‌ఐలు, సిబ్బంది మర్యాదపూర్వకంగా స్వాగతం పలికారు. గతంలో నల్లగొండ, మిర్యాలగూడ ఒన్‌టౌన్ పోలీస్‌స్టేషన్లలో సేవలందించిన ఆయన, రూరల్ పరిధిలో శాంతి భద్రతలను కాపాడేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇసుక, పిడిఎస్ బియ్యం, గంజాయి అక్రమ రవాణాపై పటిష్ట నిఘా ఏర్పాటు చేసి, పూర్తిగా అణచివేస్తామని తెలిపారు. చట్ట విరుద్ధ కార్యకలాపాలపై ప్రజలు పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే తక్షణమే సమాచారం ఇవ్వాలని సూచించారు. ఏదైనా అన్యాయం జరిగితే భయపడకుండా నేరుగా తమను సంప్రదించాలని కోరారు. శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజలు తమ వంతు సహకారం అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఐలు కృష్ణయ్య, సిహెచ్ వెంకటేశ్వర్లు, ఏ. సైదులు, ఏఎస్ఐ ఉమాపతి, ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## నవ వధువు ఆత్మహత్య



బాలానగర్(హైదరాబాద్): నవవధువు ఆత్మహత్య చేసుకున్న సంఘటన బాలానగర్ పోలీస్‌స్టేషం పరిధిలో శనివారం చోటు చేసుకుంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విజయనగరం జిల్లా, తర్లా మండలం నందిగామకు చెందిన ఈశ్వరరావుతో గత ఫిబ్రవరి 6న గంటా విజయ గౌరీ (23)కి వివాహం జరిగింది. నూతన దంపతులు బాలానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని బాల్‌రెడ్డి నగర్‌లో నివాసం ఉంటున్నారు. ఈశ్వరరావు ఉద్యోగం నిమిత్తం డ్యూటీకి వెళ్లాడు. తిరిగి ఇంటికి వచ్చేసరికి విజయగౌరి ఆత్మహత్య చేసుకుంది. మృతురాలి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు బాలానగర్ ఇన్‌స్పెక్టర్ టి.నరసింహరాజు తెలిపారు. చైతన్యపురి: ప్రేమించాలంటూ ఓ యువకుడు వేధించడంతో యువతి ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన చైతన్యపురి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. సూర్యాపేట జిల్లా పాతర్లపాడుకు చెందిన బీమగోని కృష్ణయ్య, మన్నెమ్మ దంపతుల చిన్న కుమార్తె గంగోత్రి (22) చైతన్యపురిలోని తన సోదరి నివాసంలో ఉంటోంది. పాతర్లపాడుకు చెందిన కేశబోయిన మహేష్ అనే వ్యక్తి తనను ప్రేమించాలంటూ గత ఆరునెలలుగా గంగోత్రిని వేధిస్తున్నాడు. ఇదే విషయాన్ని తండ్రికి చెప్పి తనకు భయంగా ఉందని వాపోయింది.

# సామాన్యులపై సర్కార్ పన్నుల భారం..!

### పన్నులు తగ్గించే దిశగా ఐక్యం ప్రతిపక్ష స్వరం..?

### యూత్ నాయకులు నల్లెల్లి శంకర్

పెద్దపల్లి క్రైమ్ మిర్రర్ బ్యూరోభారతదేశంలో రోజురోజుకూ సామాన్యుల జీవితాలను మరింత కష్టతరం చేస్తున్న పన్నుల విధానం గురించి దేశవ్యాప్తంగా చర్చలు కొనసాగుతున్నాయి. ప్రపంచంలోని 175 దేశాల్లో GST విధానం అమలు చేస్తున్న దేశాలలో అత్యధిక పన్ను స్లాబ్ (28%) ఉన్న ఏకైక దేశం భారతదేశమే. ఇదే మన పాలకుల ఆర్థిక విధానాల గురించి సునిశిత ప్రశ్నలు రేకెత్తిస్తోంది.

**జన జీవనంపై GST ప్రభావం:**

ప్రతి అవసరానికి పన్ను విధించడం సామాన్య ప్రజలపై భారం పెంచుతోంది.

**రోగుల మందులపై భారం:**

ఆరోగ్యంపై భారంగా పన్ను

హెల్త్ ఇన్సూరెన్స్, మెడిసిన్, మెడికల్ సర్వీసులపై 12-18% %+ూ% పెరుగుతుండటం ద్వారా మధ్యతరగతి ప్రజలు ఆరోగ్య సౌకర్యాలు పొందడం కూడా కష్టంగా మారింది.

**సామాన్యుల తినే తిండిపై కారం:**

అవసర వస్తువులపై పన్ను పాల, పెరుగు, పన్నీర్ వంటి నిత్యావసరాలపై 5%, మహిళల సానిటరీ ప్యాడ్స్‌పై 12% పన్ను అమలు చేస్తూ, సామాన్యుల కోసం అవసరమైన వస్తువులను కూడా భారంగా మార్చారు.

**కడ నిరుపేదల ఇల్లు కాటిలోనే స్వర్గ హరివిల్లు:** గృహ నిర్మాణంలో మరింత భారం సిమెంట్, స్టీల్, ఐరన్‌పై 18-28% పన్ను, వాహనాలపై 28% పన్ను విధించడం ద్వారా స్వగృహం కల సాకారం చేసుకోవడం సామాన్యులకు దూరమవుతోంది. ఇక కడు నీరు పేదలు ఇల్లు కట్టడం అనేది కలలు మాత్రమే అనుకోవాలని లేదంటే చనిపోయిన తర్వాత ఖాళీలో స్వర్గ హరివిల్లు ఉంటుందని అభివర్ణించారు.

**విద్యా ఉపాధి పై వెలిగే భారం:** విద్య, ఉపాధిపై ప్రభావం

విద్యాసంబంధిత ఉత్పత్తులు, ఉద్యోగ రుసుములపై కూడా పన్ను పెరిగిపోవడంతో సామాన్యుల విద్య, ఉపాధి అవకాశాలు తగ్గిపోతున్నాయి.

**ఈ పరిస్థితికి బాధ్యత? ఎవరు..?**

స్వాతంత్ర్యం రాక ముందు బ్రిటీష్ మన దేశ సంపదను కొల్లగొట్టారని చరిత్ర చెబుతుంది. కానీ ఇప్పుడు మన స్వదేశ పాలకులే పన్నుల రూపంలో సంపదను కొల్లగొడుతున్నారా? ఇంత అధిక పన్నుల వసూలు చేసినప్పటికీ దేశ అప్పు ఎందుకు పెరుగుతోంది? ప్రజా సంక్షేమం ఎంతమేరకు జరుగుతోంది? "ఇలాంటి పన్నుల విధానం సామాన్యుల గడిపే రోజువారీ జీవనంపై భారీ ప్రభావం చూపుతోంది. రాజకీయ పార్టీలు, ప్రభుత్వాలు నడిబడే పనులు చేస్తే భూస్థాపితం తప్పదని ఘాటుగా అన్నారు.

**కుట్రతో మోసపూరిత కుట్రలు:**




"ఇలాంటి మోసపూరిత ప్రభుత్వాలను నడుముగట్టి, ఒక కొత్త రాజకీయ వేదికను సృష్టించాల్సిన అవసరం ఉంది" అంటూ యువత, మేధావులకు పిలుపునిచ్చారు.

**ప్రజల తీర్పు అవసరం:** ప్రజలపై ఆర్థిక భారం తగ్గించడానికి పారదర్శక పాలన అవసరం. పన్నుల రూపంలో వసూలైన నిధులు అభివృద్ధి కార్యక్రమాలకు ఉపయోగపడుతున్నాయా? అనే ప్రశ్నలు ప్రజలు అడగాలి. ప్రభుత్వం ప్రతీ పన్ను రూపాయిని ప్రజా సంక్షేమానికి వినియోగించాలి.

**భారతదేశానికి మార్గదర్శనం:**

ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో పారదర్శక పాలన, సామాన్యులకు మద్దతు కల్పించే ఆర్థిక విధానాలు దేశ భవిష్యత్తును ప్రభావితం చేస్తాయి. ప్రజలు సామాన్యులపై భారాన్ని తగ్గించే ప్రభుత్వం కోసం ప్రతీ ఎన్నికలో ఆలోచనాత్మక తీర్పు ఇవ్వాలి. సమాజం మారాలి. పాలకులు జవాబుదారీతనంతో ముందుకు రావాలి. అప్పుడే నిజమైన ప్రజాస్వామ్యం వికసిస్తుంది. తెలంగాణ ప్రజల కోసం ప్రశ్నించే నాయకుడు మన సందీప్ అన్న పెద్దపల్లి పార్లమెంట్ మీ..కట్కూరి సందీప్ %ఖూ 8897221817.

# సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ గారికి సన్మానం చేసి వీడ్కోలు తెలిపిన జిల్లా పోలీసు..




**కోదాడ మార్చి 09 ( క్రైమ్ మిర్రర్):** సూర్యాపేట జిల్లా ప్రజలుకు ఎస్పీగా విలువైన పోలీసు సేవలు అందించిన సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ గారు %ణ×+% గా ప్రమోషన్ పొంది వరంగల్ సిటీ కమీషనర్ ఆఫ్ పోలీస్ గా వెలుతున్నందున ఈరోజు జిల్లా పోలీసు అధికారులు, సిబ్బంది ఆత్మీయ వీడ్కోలు సమావేశం నిర్వహించి %ణ×+% గారి దంపతులను సన్మానించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పి లు, %ఙూ% లు, %జ×% లు మాట్లాడుతూ జిల్లాలో పటిష్టంగా పోలీసు సేవలను అందించారు, ఎస్పి గా మీరు స్పష్టమైన ఆదేశాలు ఇస్తూ జిల్లాలో శాంతి భద్రతలు పరిరక్షలో బాగా పని చేశారు అని, వత్తిడి లేకుండా విధులు నిర్వర్తించాము అని అన్నారు. అనంతరం %ణ×+% సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ గారు మాట్లాడుతూ ముందుగా జిల్లా ప్రజలకు, అధికారులకు అందరికీ ధన్యవాదాలు తెలుపుతున్నాను, ఈ జిల్లాలో సేవలు అందించడం, విధులు నిర్వర్తించడం మంచి అనుభవం అని అన్నారు. ఇతర పోస్టింగ్ లతో పోలిస్తే సూర్యాపేట జిల్లాలో పని చేయడం చాలా మంచి అనుభవం అన్నారు. ప్రతి ఒక్కరూ మంచిగా సహకరించారు, మంచిగా విధులు నిర్వర్తించారు. %ఙూ% గా ఇది నాకు చివరి పోస్టింగ్ కావున సూర్యాపేట పోస్టింగ్ నాకు గుర్తుండిపోతుంది అన్నారు. జిల్లా ప్రజలకు అందరికీ ధన్యవాదాలు తెలుపుతున్నాను అన్నారు. అవకాశం వస్తె ఉన్నతాదికారిగా మళ్ళీ జిల్లా కు సేవలు అందిస్తాను అన్నారు. ఈ కార్యక్రమం నందు అదనపు ఎస్పీ అడ్మిన్ నాగేశ్వరరావు, అధనపు ఎస్పి %ూ=% జనార్ధన్ రెడ్డి, %ఙూ% లు రవి, శ్రీధర్ రెడ్డి, %ూ= ఙూ% నరసింహ చారి, %జ×% లు, %ూ×% లు సిబ్బంది ఉన్నారు.

# సీపీఐ ఎమ్మెల్సీ అభ్యర్థిగా నెల్లికంటి సత్యం

### పొత్తులో భాగంగా ఒక సీటు కేటాయించిన కాంగ్రెస్

### కృతజ్ఞతలు తెలిపిన కూనంనేని సాంబశివరావు



హైదరాబాద్: శాసనమండలి ఎమ్మెల్యేల కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో సీపీఐ అభ్యర్థిగా నల్లగొండ జిల్లా పార్టీ కార్యదర్శి నెల్లికంటి సత్యం పేరు ఖరారైంది. ఈ మేరకు ఆదివారం రాత్రి జరిగిన సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సమావేశం నిర్ణయం తీసుకున్నట్టు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు వెల్లడించారు. నల్లగొండ జిల్లా మునుగోడు మండలం ఎల్లగలగూడెంకు చెందిన నెల్లికంటి సత్యం యాదవ సామాజిక వర్గానికి చెందినవారు. 1969 జూన్ 6న జన్మించారు. ఆయన తల్లిదండ్రులు పార్వతమ్మ, పెద్దయ్య, భార్య అన్నపూర్ణ, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఎంఏ పొలిటికల్ సైన్స్ చదివారు.

**విస్తృతంగా చర్చించి ఎంపిక..**

పొత్తులో భాగంగా సీపీఐకి ఒక ఎమ్మెల్సీ స్థా నం కేటాయిస్తున్నట్టు కాంగ్రెస్ పార్టీ ఆదివా రం సాయంత్రం ప్రకటించింది. అనంతరం సీపీఐ రాష్ట్ర కార్యవర్గం హిమాయత్‌నగర్‌లోని మగ్దూం భవన్‌లో సమావేశమై చర్చించింది. మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డితోపాటు మరి కొందరు నేతలు ఎమ్మెల్సీ స్థానం కోసం ఆసక్తి చూపినా.. సామాజిక సమీకరణాలు, పార్టీ పట్ల విధేయత, ప్రజా పోరాటాల్లో పాల్గొన్న తీరు తదితర అంశాలను పరిగణనలోకి తీసుకొని నెల్లికంటి సత్యం పేరును ఖరారు చేసినట్టు తెలిసింది. తెలంగాణ శాసనమండలిలో కమ్యూనిస్టులకు ప్రాతినిధ్యం లభించడం ఇదే తొలిసారి కావడం గమనార్హం.

**కాంగ్రెస్‌కు సీపీఐ ధన్యవాదాలు**

స్నేహధర్మాన్ని పాటిస్తూ ఎమ్మెల్సీ స్థానాన్ని సీపీఐకి కేటాయించడం పట్ల ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు హర్షం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే, అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ, సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, టీపీసీసీ చీఫ్ మహేశ్‌గౌడ్, మంత్రి ఉత్తమ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

## అజేయంగా... ఆసియా చాంపియన్‌గా!

### ఐదోసారి ఆసియా కబడ్డీ టైటిల్ నెగ్గిన భారత మహిళల జట్టు



టెహ్రాన్: ఆద్యంతం ఆధిపత్యం చలాయించిన భారత మహిళల కబడ్డీ జట్టు తమకు తిరుగులేదని మరోసారి నిరూపించుకుంది. ఇరాన్‌లో జరిగిన మహిళల ఆసియా కబడ్డీ ఆరో చాంపియన్‌షిప్‌లో టీమిండియా టైటిల్‌ను నిలబెట్టుకుంది. ఎనిమిదేళ్ల విరామం తర్వాత జరిగిన ఈ మెగా ఈవెంట్‌లో భారత జట్టు లీగ్ దశలో ఆడిన మూడు మ్యాచ్‌ల్లోనూ గెలిచి సెమీఫైనల్‌కు చేరింది. సెమీఫైనల్లో, ఆ తర్వాత ఫైనల్లోనూ జైత్రయాత్ర కొనసాగించి ఐదోసారి ఆసియా చాంపియన్‌గా నిలిచింది. టైటిల్ పోరులో భారత జట్టు 32%-%25 పాయింట్లతో తేడాతో ఆతిథ్య ఇరాన్ జట్టును ఓడించింది. అంతకుముందు సెమీఫైనల్లో భారత్ 56%-%18 పాయింట్ల తేడాతో నేపాల్ జట్టుపై ఘనవిజయం అందుకుంది. లీగ్ దశలో తొలి మ్యాచ్‌లో టీమిండియా 64%-%23 పాయింట్ల తేడాతో బంగ్లాదేశ్‌పై, రెండో మ్యాచ్‌లో 76%-%21 పాయింట్లతో థాయ్‌లాండ్ జట్టుపై, మూడో మ్యాచ్‌లో 73%-%19 పాయింట్లతో మలేసియా జట్టుపై గెలుపొందాయి. మొత్తం ఏడు జట్లను రెండు గ్రూప్‌లుగా విభజించారు. గ్రూప్ 'ఎ'లో భారత్, బంగ్లాదేశ్, మలేసియా, థాయ్‌లాండ్ జట్లు... గ్రూప్ 'బి'లో ఇరాన్, ఇరాక్, నేపాల్ జట్లు ఉన్నాయి. గ్రూప్ 'బి'లోని నాలుగో జట్టు చైనీస్ తైపీ జట్టు చివరి నిమిషంలో ఈ టోర్నీ నుంచి వైదొలిగింది. ఆసియా చాంపియన్‌షిప్‌లో రాణించిన భారత జట్టు ఈ ఏడాది చివర్లో భారత్‌లోనే జరిగే వరల్డ్‌కప్ టోర్నీలో ఫేవరెట్‌గా బరిలోకి దిగనుంది.

# భారత్ తీన్‌మార్



**నిరుడు టీ20 వరల్డ్ కప్ చాంపియన్స్‌గా నిలిచిన భారత క్రికెట్ జట్టు.. ఏడాది తిరగకముందే మరో ఐసీసీ ట్రోఫీనీ సొంతం చేసుకుంది. మినీ ప్రపంచకప్‌గా భావించే 'చాంపియన్స్ ట్రోఫీ'ని టీమ్‌ఇండియా 12 ఏండ్ల సుదీర్ఘ విరామం తర్వాత గెలుచుకుంది. టోర్నీ ఆసాంతం ఆల్‌రౌండ్ ప్రదర్శనతో సత్తా చాటిన రోహిత్ సేన.. ఫైనల్ పోరులోనూ అదే జోరును కొనసాగించి ముచ్చటగా మూడోసారి 'చాంపియన్స్'గా నిలిచి దుబాయ్‌లో తీన్మార్ కొట్టింది. భారత స్పిన్నర్ల ధాటికి తక్కువ స్కోరుకే తోకముడిచిన కివీస్.. అనంతరం ఛేదనలో రోహిత్ శర్మ కెప్టెన్ ఇన్నింగ్స్‌కు తోడు శ్రేయాస్, కేఎల్ రాహుల్, అక్షర్ పటేల్ చిరస్మరణీయ ఇన్నింగ్స్‌లతో తలవంచక తప్పలేదు. ఈ విజయంతో భారత్.. 25 ఏండ్ల క్రితం (2000లో) ఇదే ట్రోఫీలో కివీస్ చేతిలోనే ఎదురైన పరాభవానికి బదులు తీర్చుకుంది.**




## సంక్షిప్త స్కోర్లు

**న్యూజిలాండ్** : 50 ఓవర్లలో 251/7 (మిచెల్ 63, బ్రాస్‌వెల్ 53 నాటౌట్, కుల్‌దీప్ 2/40, వరుణ్ 2/45)బీ

**భారత్:** 49 ఓవర్లలో 254/6 (రోహిత్ 76, శ్రేయాస్ 48, బ్రాస్‌వెల్ 2/28, సాంట్నర్ 2/16)




**మూడోసారి చాంపియన్స్ ట్రోఫీ కైవసం**

**ఫైనల్లో న్యూజిలాండ్‌పై అద్భుత విజయం**

**రాణించిన రోహిత్, స్పిన్నర్లు**

**ప్రైజ్‌మనీ విజేత: 20 కోట్లు రన్నరప్: 9.72 కోట్లు**

దుబాయ్: పుష్కరకాల విరామం తర్వాత ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ భారత్ వశమైంది. నిరుడు టీ20 వరల్డ్ కప్‌ను ముద్దాడిన రోహిత్ సేన.. తాజాగా చాంపియన్స్ ట్రోఫీనీ కైవసం చేసుకుంది. టోర్నీలో అజేయంగా ఫైనల్ చేరిన టీమ్‌ఇండియా.. ఆదివారం దుబాయ్ వేదికగా జరిగిన స్పిన్ థ్రిల్లర్‌లో 4 వికెట్ల తేడాతో న్యూజిలాండ్‌ను మట్టికరిపించి ముచ్చటగా మూడోసారి 'చాంపియన్స్'గా నిలిచింది. స్పిన్నర్లు ఆధిపత్యం చెలాయించిన మ్యాచ్‌లో భారత్‌నే విజయం వరించింది. కివీస్ నిర్దేశించిన 252 పరుగుల ఛేదనలో రోహిత్ (83 బంతుల్లో 76, 7 ఫోర్లు, 3 సిక్సర్లు) కెప్టెన్సీ ఇన్నింగ్స్‌తో చెలరేగగా మిడిలార్డర్‌లో శ్రేయాస్ అయ్యర్ (62 బంతుల్లో 48, 2 ఫోర్లు, 2 సిక్సర్లు), కేఎల్ రాహుల్ (33 బంతుల్లో 34 నాటౌట్, 1 ఫోర్, 1 సిక్స్), అక్షర్ పటేల్ (40 బంతుల్లో 29, 1 ఫోర్, 1 సిక్స్) కీలక ఇన్నింగ్స్‌లు ఆడి మెన్ ఇన్ బ్లూను విజేతలుగా నిలబెట్టారు. అంతకుముందు భారత స్పిన్ మాంత్రికులు వరుణ్ చక్రవర్తి (2/45), కుల్‌దీప్ యాదవ్ (2/40), రవీంద్ర జడేజా (1/30), అక్షర్ (0/29) కట్టడి చేయడంతో న్యూజిలాండ్ నిర్ణీత ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 251 పరుగులకే పరిమితమైంది. డారిల్ మిచెల్ (101 బంతుల్లో 63, 3 ఫోర్లు), మైఖేల్ బ్రాస్‌వెల్ (40 బంతుల్లో 53 నాటౌట్, 3 ఫోర్లు, 2 సిక్సర్లు) రాణించడంతో ఆ జట్టు పోరాడగలిగే స్కోరును సాధించింది. రోహిత్‌కు 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్', రచిన్ 'ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్' అవార్డులు దక్కాయి.

**స్పిన్ తంత్రంలో చిక్కుకుని..**

టాస్ గెలిచి ముందు బ్యాటింగ్ చేసిన కివీస్ ఇన్నింగ్స్‌లో తొలి 7 ఓవర్లు ఒక ఎత్తు అయితే ఆ తర్వాత 43 ఓవర్లు మరో ఎత్తు. వరుణ్, కుల్‌దీప్, జడేజా, అక్షర్ మాయాజాలంలో చిక్కుకుని కివీస్ రెక్కతెగిన కివీ పక్షిలా విలవిల్లాడింది. పది కాదు.. ఇరవై కాదు.. ఈ నలుగురూ కలిసి నిరాటంకంగా 35 ఓవర్లు (మొత్తం 38) వేసి న్యూజిలాండ్‌ను కోలుకోనీయలేదు. ఈ టోర్నీలో అద్భుత ఫామ్‌లో ఉన్న రచిన్ రవీంద్ర (29 బంతుల్లో 37, 4 ఫోర్లు, 1 సిక్స్) దూకుడుగా ఆడటంతో భారత పేస్ ద్వయం షమీ, హార్దిక్ ఏమాత్రం ప్రభావం చూపలేకపోయారు. పేసర్లతో లాభం లేదని గ్రహించిన రోహిత్.. ఆరో ఓవర్లోనే వరుణ్‌ను బరిలోకి దింపాడు. అతడు తన రెండో ఓవర్లోనే ఓపెనర్ విల్ యంగ్ (15)ను వికెట్ల ముందు దొరకబుచ్చుకుని కివీస్ వికెట్ల పతనానికి శ్రీకారం చుట్టాడు. ఆ జట్టు కట్టడికి ఇదే తొలి మెట్టు. ఇదే ఊపులో రోహిత్.. 11 ఓవర్లో కుల్‌దీప్‌నకు బంతినిచ్చాడు. అతడు తొలి బంతినే గూగ్లీతో రచిన్‌ను క్లీన్‌బౌల్డ్ చేయడమే గాక తన మరుసటి ఓవర్లో రెండో బంతికి ప్రమాదకర కేన్ విలియమ్సన్ (11)నూ రిటర్న్ క్యాచ్‌తో పెవిలియన్‌కు పంపాడు. రచిన్, విలియమ్సన్ నిష్క్రమించేటప్పటికీ (12.2 ఓవర్లలో) 75/3గా ఉన్న కివీస్ స్కోరు ఆ తర్వాత క్రమంగా నెమ్మదించింది.

**ఆదుకున్న మిచెల్, బ్రాస్‌వెల్**

విలియమ్సన్ స్థానంలో వచ్చిన లాథమ్ (14), మిచెల్‌తో కలిసి 11 ఓవర్లు ఆడి 33 పరుగులే జోడించాడు. పట్టుదలతో క్రీజులో నిలిచిన లాథమ్‌ను జడేజా 24వ ఓవర్లో ఎల్బీగా వెనక్కిపంపడంతో కివీస్ నాలుగో వికెట్ కోల్పోయింది. ఈ దశలో మిచెల్‌కు జతకలిసిన ఫిలిప్స్ సింగిల్స్ తీసినా వేగంగా ఆడలేకపోయారు. మిచెల్ అయితే వికెట్ ఇవ్వకూడదన్న పట్టుదలతో ఆడటంతో రన్‌రేట్ నెమ్మదించింది. ఐదో వికెట్‌కు 87 బంతుల్లో 57 పరుగులు జతచేసి ప్రమాదకరంగా పరిణమిస్తున్న ఈ జోడీని విడదీయడానికి రోహిత్.. మళ్లీ వరుణ్‌కే బంతిని అందించాడు. 38వ ఓవర్లో అతడు వేసిన గూగ్లీ.. మిడిల్ వికెట్‌ను గిరాటేయడంతో ఫిలిప్స్ నిష్క్రమించాడు. మిచెల్ ఎట్టకేలకు 91 బంతుల్లో అర్ధ శతకాన్ని పూర్తిచేసుకున్నాడు. 12 ఓవర్లకే 75 పరుగులు చేసిన కివీస్.. 200 పరుగుల మార్కును 45వ ఓవర్లో అందుకుంది. ఫిఫ్టీ తర్వాత ధాటిగా ఆడే క్రమంలో



మిచెల్.. షమీ వేసిన 46వ ఓవర్లో రెండు బౌండరీలు బాదినా నాలుగో బంతికి ఓవర్ ఎక్స్‌ట్రా కవర్ వద్ద రోహిత్ చేతికి చిక్కాడు. కానీ ఆఖర్లో బ్రాస్‌వెల్ వేగంగా ఆడి 39 బంతుల్లోనే అర్ధ సెంచరీ సాధించాడు. ఆఖరి 6 ఓవర్లలో ఆ జట్టు 67 పరుగులు రాబట్టింది.

**రో'హిట్' మేనియా..**

స్పిన్నర్లకు విపరీతంగా సహకరించిన స్పిన్ పిచ్‌పై ఛేదన అంత ఈజీ కాదని టీమ్‌ఇండియా అభిమానులు భావించినా రోహిత్ కెప్టెన్సీ ఇన్నింగ్స్‌కు తోడు మిడిలార్డర్‌లో శ్రేయాస్, అక్షర్ నిలకడ ఆఖర్లో రాహుల్‌తో భారత్ విజయతీరాలకు చేరింది. ఎదుర్కొన్న రెండో బంతినే స్కేర్ లెగ్ దిశగా సిక్సర్‌తో ఇన్నింగ్స్ ఆరంభించిన హిట్‌మ్యాన్ ఒరూర్క్ రెండో ఓవర్లో రెండు బౌండరీలు బాదాడు.స్మిత్ ఆరో ఓవర్లో రెండో బంతిని 92 మీటర్ల భారీ సిక్సర్ కొట్టాడు. అతడే వేసిన 8వ ఓవర్లో 6, 4, 4తో రెచ్చిపోయాడు. మరో ఎండ్‌లో గిల్ (50 బంతుల్లో 31, 1 సిక్స్) నెమ్మదిగా ఆడినా రోహిత్ దూకుడుతో భారత రన్‌రేట్ 6కు పైనే నమోదైంది. సాంట్నర్ కూడా స్పిన్నర్లతో దాడి చేయించడంతో భారత స్కోరు వేగం నెమ్మదించింది.

సాంట్నర్ 11వ ఓవర్లో తొలి బంతికి డీప్ కవర్ దిశగా సింగిల్ తీసిన రోహిత్.. 41 బంతుల్లో అర్ధ సెంచరీని పూర్తిచేశాడు. అయితే సాఫీగా సాగుతున్న భారత ఇన్నింగ్స్‌లో సాంట్నర్ చిన్న కుదుపు తెచ్చాడు. అతడి 19వ ఓవర్లో గిల్ ఎక్స్‌ట్రా కవర్ వద్ద కొట్టిన బంతిని ఫిలిప్స్ సూపర్ మ్యాన్ రేంజ్‌లో పైకెగిరి క్యాచ్ పట్టడంతో 105 పరుగుల తొలి వికెట్ భాగస్వామ్యానికి తెరపడింది. ఆ మరుసటి ఓవర్లోనే బంతిని అందుకున్న బ్రాస్‌వెల్.. కోహ్లీ (1)ని వికెట్ల ముందు బలిగొనడంతో భారత్ ఒత్తిడికి లోనైంది. ఆ తర్వాత కొద్దిసేపటికే రచిన్ వేసిన 27వ ఓవర్లో ముందుకొచ్చి ఆడబోయిన హిట్‌మ్యాన్.. స్టంపౌట్ అయ్యాడు.

**ఆపద్బాంధవులు అయ్యర్, అక్షర్**

17 పరుగుల వ్యవధిలో 3 కీలక వికెట్లు కోల్పోవడంతో ఒత్తిడికి గురైన భారత ఇన్నింగ్స్‌ను శ్రేయాస్, అక్షర్ నిలబెట్టారు. ఈ ఇద్దరూ అనవసర షాట్లకు పోకుండా లక్ష్యాన్ని వడివడిగా కరిగించారు. రోహిత్ మాదిరిగానే సాంట్నర్ సైతం వరుసగా స్పిన్నర్లతో దాడి చేయించడంతో రన్‌రేట్ కాస్త తగ్గినా ఈ ద్వయం నిలకడగా పరుగులు రాబట్టింది. ఫిలిప్స్ 37వ ఓవర్లో మూడో బంతికి భారీ సిక్సర్ కొట్టిన అయ్యర్.. తర్వాతి బంతికే లాంగాన్ వద్ద జెమీసన్ క్యాచ్ ఇవ్వడంతో ఊపిరి పీల్చుకున్నాడు. కానీ దానిని సద్వినియోగం చేసుకోలేకపోయాడు. సాంట్నర్ 39వ ఓవర్లో స్కేర్ లెగ్ వద్ద రచిన్ డైవింగ్ క్యాచ్‌తో పెవిలియన్ చేరాడు. 61 పరుగుల నాలుగో వికెట్ భాగస్వామ్యానికి తెరపడింది. శ్రేయాస్, అక్షర్ నిష్క్రమించే సమయానికి భారత విజయానికి 49 పరుగులు అవసరమవగా ఆఖర్లో రాహుల్ మరో విలువైన ఇన్నింగ్స్ ఆడాడు. హార్దిక్ (18, 1 ఫోర్, 1 సిక్స్),జడేజా (9 నాటౌట్, 1 ఫోర్) అండతో లాంఛనాన్ని పూర్తిచేశాడు.

**స్పిన్ తంత్రం.. బ్యాటింగ్ మంత్రం..**

భారత క్రికెట్ జట్టు కీర్తికిరీటంలో మరో కలికుతురాయి చేరింది. సుదీర్ఘ దేశ క్రికెట్ చరిత్రలో ఎన్నో చిరస్మరణీయ విజయాలు సొంతం చేసుకున్న టీమ్‌ఇండియా మరో అపురూప సందర్భంతో కోట్లాది అభిమానుల హృదయాలను కొల్లగొట్టింది. రెండేండ్ల క్రితం సొంతగడ్డపై ఆస్ట్రేలియా చేతిలో అనూహ్య పరాజయంతో వన్డే ప్రపంచకప్ టైటిల్ చేజార్చుకున్న భారత్..మినీ ప్రపంచకప్‌గా భావించే చాంపియన్స్ ట్రోఫీలో తీన్మార్‌తో దుమ్మురేపింది. సరిగ్గా 12 ఏండ్ల క్రితం మహేంద్రసింగ్ ధోనీ సారథ్యంలో ఇంగ్లండ్ గడ్డపై చాంపియన్స్ ట్రోఫీ గెలిచిన టీమ్‌ఇండియా పుష్కరకాలం తర్వాత ముచ్చటగా మూడోసారి టైటిల్‌ను ఖాతాలో వేసుకుంది. సమిష్టి ప్రదర్శనతో సత్తాచాటుతూ ప్రపంచ క్రికెట్‌పై టీమ్‌ఇండియా చెరగని ముద్ర వేసింది. బంగ్లాదేశ్‌తో మొదలైన టీమ్‌ఇండియా విజయ ప్రస్థానం ఆఖరి వరకు దిగ్విజయంగా సాగింది. తమ తొలి మ్యాచ్‌లో బంగ్లా భరతం పట్టిన రోహిత్‌సేన..మలి పోరులో దాయాది పాకిస్థాన్‌ను పాతరేసింది. పదునైన పేస్‌తో పాక్ భయపెట్టాలని చూసినా..



